
వసంత్ పిక్చర్స్ వారి కానుక
కె.సి.సి.కె.వారి ...
సంచారి
దర్శకత్వం... ఎన్.సి.రాజన్
నవయుగ
Arts&Coys

కథా సంగ్రహం

విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన మహారాజులు ఉత్తములు, ఉదారులై, ప్రజాశ్రేయస్సునే దృష్టిలో పెట్టుకుని ఆధిపత్యం సాగించేవారు.

మైసూరు సింహాసనాధీశుడైన పుట్టస్వామి సుఖలాలసుడై పరిపాలనను నిర్లక్ష్యం చెయ్యడం గమనించి, అతని సోదరుడు కంఠీరవుడు, రాజమాత అతనితో వాదించి సక్రమ మార్గానికి మరల్చుతారు. ఇంతకాలం రాజు పేరుతో అక్రమాలు సాగిస్తున్న సర్వసేనాని విక్రమరాయలు యిది సహించలేక, పుట్టస్వామికే విషప్రయోగం చేయించి, చంపించుతాడు.

ఆ తర్వాత రాజ్యానికి వచ్చిన కంఠీరవుడు, విక్రమరాయలు దుండగాలను అరికట్ట ప్రయత్నిస్తే, సర్వసేనాని అతనిమీదగూడా పగబట్టి చంపమని అనుచరులను ఆజ్ఞాపిస్తాడు. ఆ అనుచరులు విక్రమరాయలనే హత్యచేస్తారు. కాని విక్రమరాయలు, తాను చనిపోయేముందు తన సహచరుడైన నంజరాజయ్యచేత తాను కంఠీరవునిపై పగ సాధించి, సింహాసనం ఆక్రమిస్తానని ప్రమాణం చేయించుకుంటాడు. నంజరాజయ్య మహారాజును మట్టుపెట్టడానికి పన్నాగాలు ప్రారంభిస్తాడు.

ఇది యిలా వుండగా, మహారాజు తిరుచినాపల్లి వెళ్ళి అక్కడొక ప్రసిద్ధమల్లుని జయించి, ఒక ఏనుగుతో పోరుసల్పి ఓడించి తిరిగివస్తూ దుర్గ అనే నర్తకిని చూసి ప్రేమిస్తాడు.

దుర్గ ఒక దేవదాసి. ఆమె విశ్వనాథశాస్త్రి అనే ఒక సంగీత విద్వాంసుని శిష్యురాలిగా చేరి, తాను తన కళాసంపదను భౌతిక సౌఖ్యంకోసం వినియోగించనని శపథం తీసుకుంటుంది.

మహారాజు, దుర్గ రహస్యంగా ఉద్యానవనంలో కలుసుకుంటూ వుంటారు. మహారాజు తన సంగతి ఆమెదగ్గర మరుగుపరచి, తాను మహారాజుగారిదగ్గర కొలువుచేసే ఒక దేశసంచారినని చెపుతాడు. వారిద్దరి ప్రేమ దినదినాభివృద్ధి పొందుతుంది.

విశ్వనాథశాస్త్రి, దుర్గ ప్రేమకు లొంగిందని గ్రహించి, తన శపథాన్ని తప్పిందని ఆగ్రహించి, తన సంగీతాన్నే విసర్జించి వెళ్ళి కృషీవలుడుగా జీవనం ప్రారంభిస్తాడు.

మహారాజు దుర్గను రాజప్రాసాదానికి ఆహ్వానించి చిన్న రాణిని చేస్తాడు.

ఆమె విశ్వనాథశాస్త్రి పట్ల భక్తితో గురుదక్షిణ పంపితే అది అతడు తిరస్కరిస్తాడు. ఆఖరికి ఆమె స్వయంగా వెళ్ళి చూచే సమయానికి ఆయన పరమపదించివుంటాడు.

దుర్గ అంతఃపురంలో వున్న కాలంలోనే నంజరాజయ్య మహారాజును హత్యచెయ్యాలని తీవ్రంగా ప్రయత్నిస్తాడు. దుర్గకు ప్రేమావేశంలో రాజుగారి చిత్రపటంవద్ద మాట్లాడటం అలవాటు. ఆమె/అదేవిధంగా ఒకనాడు మాట్లాడుతూండగా, అక్కడ దాగి వున్న నంజరాజయ్య తప్పించుకుపోవడం చూసి, మహారాజు, దుర్గ శత్రువులతో చేరిపోయిందని శంకిస్తాడు.

ప్రేమించి, ఆదరించినందుకు దుర్గ తనకే ద్రోహం చేస్తూందని మహారాజుకు ఆగ్రహం కలుగుతుంది.

నంజరాజయ్య అనుచరులతో సహా రాజప్రాసాదాన్ని చుట్టుముట్టి, మహారాజును చంపడానికి ప్రయత్నిస్తాడు.

శత్రువుల వ్యూహాలను మహారాజు ఏ విధంగా ఛేదిస్తాడు?

అనుమానించబడిన అమాయకురాలు దుర్గగతి ఏమౌతుంది?

మీరే చూసి ఆనందించండి!

పాటలు

పాట - 1   పాడినవారు : పి. బి. శ్రీనివాస్

సంగీత దేవతా!
సాష్టాంగ వందనం
సంగీత దేవతా!
స్వరరాగ లయతాళ
సౌందర్య శ్రీవాణి!
సంగీత దేవతా....

ఆరోహ అవరోహ స్వరయోగ సంయోగ
సాహిత్య స్వర్గాలు సృష్టించు శారదవు!
లోకములె ఊగెనులే
హృదయాలె పొంగెనులే!
నీదు శక్తియె భువిని
కీర్తి జ్యోతిగా వెలిగె!
పూజింతు నో ధాత్రి
బహుపుణ్య భాగ్యవతి!
ఓ మేఘ రంజనీ!
వరుణేంద్రుని రాణి!
భువిని వరదలు పార
కురియు మమృత ధార!

పాట - 2   పాడినవారు : రాధా జయలక్ష్మి.
శూలమంగళం రాజ్యలక్ష్మి.

కర్నాట రాజ్య మణికంఠీరవా!
చిరకాలం నిలచు నిల నీ వైభవం!
మహిత శోభల వెలుగు
మిత్రకుల కమల మార్తాండా!
వీరా! శూరా! మొనగాడా!
సుగుణ గంభీరా!
రాజ కందర్ప
సంగీతలోల సాహిత్య రత్నాకరా!
రాజాధిరాజ! నరసింహ రాజ!
దేవా! విజయీభవ!
శిల్పుల కీ జగతి కల్పతరూ వీవేను.
కళలా కవిపుంగవులా కామధేనూ!

వీరా! నరపాలా! వరవిజ్ఞాన ఖనీ!
నీకూ సములెవ్వ రిలా
దివ్యధాత్రి తిలక మీవె!
దైవపు దీవెనలు నీవె!
ఈ భువి హాయిగ వర్ధిలు!
కల్పతరూ!
కల్పతరూ!

పాడినవారు: పి. బి. శ్రీనివాస్

పాట - 3

నాట్యవిలోలా! ఆడేవేలా!
మోహినిలీల హావభావము లేలా!
నీదు శోభయే ఇలను చిందెనే
అందచందము లవె విందులాయెనే!
ఝుంఝుణ ఝణితా!
మంజుల హసితా!
సింజితపద చరితా!
కింకిణీ రవళి శృంగార మురళీ
మేను చలించె చెలీ!
నటన మాడవే తరుణీ
నటన మాడవే
నయ ముఖాభినయ విధాల
నటన మాడవే తరుణీ
నటన మాడవే!
ఢమరుకాలు ఢం ఢన యన
కాలి గజ్జె ఘలుఘల్లన
తళుకు బెళుకు మోహినివలె
కులుకు తళుకు
కులుకు తళుకు లొలుకు లలనా!
నటన మాడవే తరుణీ
నటన మాడవే!

పాడినవారు: జానకి

పాట - 4

సంచారీ! ....
సంచారీ! మనలేనోయ్ నన్ను
మరువకుమా సఖుడా!
కన్నె మనసులో కలతనిండెనే సంచారీ!....
నీవులేని క్షణమె యుగముగా సాగే.
మధురసుఖాలే కలలై జారే

ప్రేయసి ఎదలో చింతలు మీరే।
సంచారీ! మనలేనోయ్
తావులు చల్లే పూవులచెంత
వెదకెద నీకై ఈ ఇలయంత
నిన్నె వరింతు జీవితమంత।
సంచారీ! మనలేనోయ్।
ఆశలులేని బ్రతుకేమౌనో,
ప్రేయసి గతి ఈ కన్నీరేనో
హృదిలో వేదన దహియించేనో।
సంచారీ! మనలేనోయ్:

పాట – 5 పాడినవారు: పి. బి. శ్రీనివాస్, జానకి.

సంచారి: పూవులు చిందే తేనియ లందీ
కోయిల తీయగ కూసెనులే।
పాడెనులే గాలు లివే।
హృదయాలు విరిసే శోభ లివే।
దుర్గ : జీవితమే నవసౌఖ్య మందగా
కోర్కెల నెలవై వెలసెనులే।
నవ్వులు విరిసే యౌవనమే ఇది
కలయో ఇలయో తెలియదులే।

సంచారి: అందాల చిలుకే ముద్దులు గులికే
నా యెద విరహం కలచెనులే!
యౌవన మధువే నీకు కానుకని
ప్రేయసి తానై వచ్చెనులే।
దుర్గ : నూపుర నవ ఝుంఝుణల శృతులు సను
ప్రేమలలో తేలించెనులే।
రాగసుధా అనురాగ సుధా
ఎదలో నదులై కురిసెనులే।
సంచారి: ప్రణయ విహారం యువహృదయాలను
కాంక్షలలో కరిగించె నోహో:
ఇద్దరు : ప్రేమమయం ఆనంద విలాసం
దివ్య సుఖాలను విరిసె నోహో।

పాట - 6 పాడినవారు: రాధా జయలక్ష్మి.

అందములకు నీవు రాణివె।
అమృతాసవమ్ము నీదు వాణి:
అందములకు ....
వికసించిన శోభలందు
తనువంతయు కనులవిందు

సురలె నీదు దివ్యమూర్తి
చూచి సిగ్గు చెందు
నేటి లోకమందు
అందములకు నీవు రాణివే!
తరుణ యౌవనివే!
భువి నవమోహినివే!
నిరుపమాన సుందరివే!
యదుకులాబ్ధి చంద్రికవే
ప్రీతిమీర నిన్నే పూజ చేసెదలే
ప్రేమలోక కల వాణివె!
రమణీమణివే! రాణివె!
మా దొరవే! కరుణానిధివే
చెలినే! కనవో!

ప్రేమ స్వరూపుడవే
జగాలకు పూజ్యుడవే
అవనిగల సుజనులకూ
ఆశాజ్యోతివే!
ఆశతో నిను పిలుతు!
భక్తితో నిను కొలుతూ!
మా హృదయ మందిరమ్ము
వెలయవా నీ వనుక్షణమ్ము
చూపే అనురాగమూ
పలుకే సందేశమూ
ఈ భువి నీవేలే
ధర్మ స్వరూపము!

తారాగణం

రాజకుమార్, ఉదయకుమార్, కాంతారావు, ఆర్. నాగేంద్రరావు, బాలకృష్ణ, నరసింహరాజు, అశ్వద్ధ్, వీరభద్రప్ప, లీలావతి, సంధ్య, రమాదేవి,

టెక్నీషియన్లు

కథ ;	జి. వి. అయ్యర్
మాటలు, పాటలు, నిర్వహణ :	అనిసెట్టి సుబ్బారావు
సహాయకుడు :	అప్పారావు
ఛాయ :	బి. దొరై రాజ్
సహాయకులు :	జి. వి. రమణి, కె. నాగన్, చంద్రమోహన్.
సంగీతం :	జి. కె. వెంకటేష్

నేపధ్యగానం :

పి. బి. శ్రీనివాస్ ; జానకి, రాధా జయలక్ష్మి, శూలమంగలం రాజలక్ష్మి ;

నృత్యం :	పి. ఎస్. గోపాలకృష్ణన్
నర్తకులు :	రేవతి, శకుంతల.
కళ :	ఆర్. బి. ఎస్. మణి.
మేకప్ :	దొరైస్వామి
సహాయకుడు :	విశ్వాంబరం
స్టంట్ :	శ్యామసుందర్
సహాయకుడు :	సీతారాం
సెట్స్ :	టి. యస్. మునుస్వామి
శిల్పం :	వి. యస్. నటరాజన్
లైటింగ్ :	నటేశన్

స్టూడియో

విక్రమ్ స్టూడియోస్, మద్రాసు.

ప్రాససింగ్,

విక్రమ్ స్టూడియోస్ & లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాస్ ; బెంగుళూరు

దర్శకత్వం, కూర్పు :

యస్. సి. రాజన్

—నవయుగ.